# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper:https:epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 171, ఎడిటర్ : నీలి రాముసుబ్బయ్య పేజీలు : 8 వెల రూ. 2 మంగళవారం -22 - సెప్టెంబర్ - 2026

Published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana



విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898


## 45 గంటలు.. నాలుగు రాకెట్లు.. 30 ఉపగ్రహాలు.. అంతరిక్షం రంగంలో చైనా దూకుడు



### ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలోకి చేర్చిన నాలుగు రాకెట్లు

మూడు వేర్వేరు ప్రయోగ కేంద్రాల నుంచి ప్రయోగాలు

రెండు రాకెట్లను అభివృద్ధి చేసిన ప్రైవేటు సంస్థలు

నాలుగు ప్రయోగాల్లో జరగని రాకెట్ దశల రికవరీ

## యుద్ధ మేఘాల నీడలో ఐరాస భేటీ.. మోదీ, జిన్‌పింగ్, పుతిన్ గైర్హాజరు



యుద్ధాల నడుమ ఐరాస ఉన్నత స్థాయి సమావేశాలు

ఈ భేటీకి ప్రధాని మోదీ, చైనా, రష్యా అధ్యక్షులు గైర్హాజరు

భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ శనివారం ప్రసంగం

ఈసారి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రమాదాలపై ప్రధానంగా చర్చ

అసలైన చర్చలు తెరవెనుక సమావేశాల్లోనే జరుగుతాయని వెల్లడి

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో తీవ్రమైన యుద్ధాలు, ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి



## ఏపీలో జూడాలకు గుడ్ న్యూస్ చెప్పిన కూటమి ప్రభుత్వం

- ఏపీలో జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్ల స్టైఫండ్ పెంపు
- ఎంబీబీఎస్, బీడీఎస్ ఇంటర్న్‌లకు 10 శాతం పెరుగుదల
- పీజీ విద్యార్థులకు 5%, సూపర్ స్పెషాలిటీ వారికి 3.5% పెంపు
- ప్రభుత్వంపై ఏటా రూ.34.08 కోట్ల అదనపు ఆర్థిక భారం
- 2026 జనవరి 1 నుంచే పెంపు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడి

## టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం.. మంత్రి లోకేశ్ మాస్ వార్నింగ్



- స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడికి దిగారంటూ లోకేశ్ ఆగ్రహం
- దైవం వంటి గురువులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- దేశానికి వన్నె తెచ్చిన క్రీడాకారులను జగన్ అవమానిస్తున్నారని ఆరోపణ
- రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని విమర్శ
- ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి రావొద్దని హితవు

# అభివృద్ధి, ఆర్థిక ప్రగతిలో కుప్పం దూసుకెళ్తోంది..!

### కుప్పం బహిరంగ సభలో.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- ★ జీడీపీలో 37 శాతం వృద్ధి.. తలసరి ఆదాయం 35 శాతం పెరుగుదల
- ★ పరిశ్రమల్లో రూ.9,872 కోట్ల పెట్టుబడులు.. 80,124 మందికి ఉపాధి లక్ష్యం
- ★ 'స్వర్ణ కుప్పం' దిశగా సమగ్ర అభివృద్ధి
- ★ కుప్పం బహిరంగ సభలో.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




చిత్తూరు జిల్లా కుప్పం: కుప్పం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి 'స్వర్ణ కుప్పం'గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కుప్పంలో రెండు రోజు పర్యటనలలో భాగంగా సోమవారం కొత్తపేటలోని ప్రజా వేదిక వద్ద స్వర్ణ కుప్పం సాధించి అమలులో దిశగా లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. మిగతా 2 లో



## పోఖ్రాన్ ఆంక్షల తర్వాత మళ్లీ.. భారత్‌పై అమెరికా సుంకాల కత్తి

రష్యా చమురు దిగుమతి చేసుకునే దేశాలపై అమెరికా కొత్త చట్టం

ఈ చట్టంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం

భారత్ నుంచి వచ్చే వస్తువులపై 100శాతం వరకు సుంకాలు విధించే అవకాశం

25 ఏళ్ల క్రితం నాటి పోఖ్రాన్ ఆంక్షల తరహా పరిస్థితులు పునరావృతం అవుతాయనే ఆందోళన

దేశ ఇంధన భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన భారత ప్రభుత్వం

## 'రౌడీయిజం చేసేవారి తోక కత్తిరిస్తాం'..

### టీచర్లపై దాడిని ఖండించిన చంద్రబాబు

టీచర్లపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం. కఠిన చర్యలు తీసుకుంటాం



అమరావతి: విజయవాడలో స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైకాపా నేతల దాడిని ఏపీ సీఎం చంద్రబాబు ఖండించారు. ఫేక్ పార్టీ అందరినీ ఫేక్ అంటే సహించేది లేదన్నారు. "విజయవాడలో గురువులపై రౌడీలు దాడి చేస్తున్నారు. టీచర్లపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం. కఠిన చర్యలు తీసుకుంటాం. సాక్షి రిపోర్టర్.. టీచర్‌పై దాడి చేశారంటే వైకాపా ఎంత బరితెగించిందో అర్థం చేసుకోండి. అసెంబ్లీకి వచ్చి చర్చిస్తే సాక్ష్యాధారాలతో నోరు మూయిస్తాం. చట్టబద్ధ ప్రక్రియపై కోర్టుకు వెళ్లొచ్చు.. కానీ దాడులేంటి? ఉపాధ్యాయులపై రౌడీలను ఎగదోయడమేంటి? గత పాలనలో పాలకులే రౌడీయిజం చేశారు.. దారుణాలకు పాల్పడ్డారు. కుప్పం వస్తే నన్ను కూడా ఇబ్బంది పెట్టారు. దౌర్జన్యాలకు దిగారు. రౌడీయిజం చేసేవారి తోక కత్తిరిస్తాం. రౌడీలు, విధ్వంసకారులను తరిమికొట్టే సత్తా కుప్పానికి ఉంది" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా? రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

### ఎండిపోతున్న పంటలకు నీళ్లివ్వాలని కోరిన రైతులను అరెస్ట్ చేశారన్న కేటీఆర్

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం
- బీఆర్ఎస్ నేతలను అక్రమంగా నిర్బంధించారని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డిది రాక్షస మనస్తత్వమంటూ తీవ్ర విమర్శ



హైదరాబాద్: ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన రైతులను, మిగతా 2 లో




## జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణం: జూపల్లి

- హయాంలో జూరాల దగ్గర అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదు
- వరద లేని పరిస్థితుల్లో గేట్లు ఎత్తితే తాగునీటికి ఇబ్బంది కాదా?
- "కేసీఆర్ గతంలో 20 టీఎంసీల గట్టు రిజర్వాయర్‌ను తీసుకొస్తామని చెప్పారు
- జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం నుంచి నీళ్లు తెస్తామన్నారు
- కేసీఆర్ హయాంలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 30 శాతానికి మించలేదు

# చాలా ఖరీదైన ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం

### క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మించి ఇస్తాం

మంత్రి పొంగులేటి

- ★ రాయదుర్గంలో మల్కంచెరువు వెనుక 2.85 ఎకరాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన
- ★ "బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు పేదలను పట్టించుకోలేదు
- ★ అధికారం పోయాక.. పేదల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు




రాయదుర్గం: క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులందరికీ ఇల్లు వచ్చేవరకు ఈ పథకం విడతల వారీగా కొనసాగుతుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గంలో మల్కంచెరువు వెనుక 2.85 ఎకరాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మిగతా 2 లో

## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

### సిద్దిపేటలో తన భూముల పరిశీలనపై హరీశ్ రావు స్పందన




- వస్తున్నారని చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్య
- 3,000 మంది పోలీసుల మోహరింపుపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన హరీశ్
- తన ఆస్తులన్నీ అఫిడవిట్‌లో ప్రకటించానని స్పష్టీకరణ
- అబద్ధాలు ప్రచారం చేయొద్దని కాంగ్రెస్ నేతలకు హితవు

## శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న

### -పరిగి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

### పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి సకుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కుటుంబ సమేతంగా అష్టాదశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహా పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.స్వామివారి ఆశీస్సులు పొంది,అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): ప్రజావాణి దరకాస్తులను అత్యంత ప్రాధాన్యత నిచ్చి , పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారము జిల్లా కలెక్టరేట్ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, పింఛన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, ఉపాధి, రహదారులు, గ్రామ పంచాయతి, హౌసింగ్ , తదితర అంశాలకు సంబంధించిన 117 వినతులను సమర్పించారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల ప్రకారం పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, దరఖాస్తులపై నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా వాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటా చారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్,డి ఆర్ ఓ స్వర్ణ లతా, జాడ్ పి సి ఇ ఓ సుదీర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో టీడీపీ పార్లమెంట్ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలించిన మంత్రి డా.స్వామి



ప్రకాశం / ఒంగోలు, మహి న్యూస్, సెప్టెంబర్ 21 : ఒంగోలులో నిర్మాణంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను సోమవారం నాడు రాష్ట్ర మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించిన మంత్రి, ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనుల వివరాలను సంబంధిత ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ నిర్మాణంలో చేపడుతున్న వివిధ పనులు, మౌలిక వసతుల ఏర్పాట్లు, కార్యాలయ వినియోగానికి అనుగుణంగా చేపడుతున్న నిర్మాణ ప్రణాళిక తదితర అంశాలపై చర్చించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత ప్రణాళిక ప్రకారం పూర్తి చేసేలా చర్యలు



తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యాలయాన్ని తీర్చిదిద్దడంతో పాటు, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో నిర్వహించేందుకు అవసరమైన వసతులు కల్పించడంపై దృష్టి సారించామన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలకు కార్యాలయం ఒక సమన్వయ వేదికగా నిలుస్తుందని, ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత వర్గాలతో సమన్వయం చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి మరింత ముందుగానే కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

## ఎనిమిదేళ్ల చిన్నారిపై లైంగిక దాడి...

### నోట్లో గుడ్డలు కుక్కి మరీ అత్యాచారం..! కామాంధునిపై పోక్సో కేసు నమోదు

### బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మహిళల ఆందోళన



తాళ్లరేవు (మహి న్యూస్ ), సెప్టెంబర్ 21: కామంతో కళ్లు మూసుకుపోయిన 40 ఏళ్ల వ్యక్తి అభం శుభం తెలియని ఎనిమిదేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిన్నపిల్ల అని కూడా చూడకుండా నోట్లో గుడ్డలు కుక్కి మరీ అత్యాచారానికి ఒడిగట్టినట్లు బాలిక కుటుంబ సభ్యులు ఆరోపించారు. బాలిక అమ్మమ్మ రత్స సత్యవేణి, గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిన్నారి స్థానిక పాఠశాలలో చదువుతోంది. గత రెండు రోజులుగా ఆ బాలిక చురుకుగా లేకపోవడంతో అమ్మమ్మ సత్యవేణి ప్రశ్నించింది. గ్రామానికి చెందిన రచ్చా దాసు అనే వ్యక్తి తనను గదిలోకి తీసుకువెళ్లి, నోట్లో గుడ్డలు కుక్కి అసభ్యంగా ప్రవర్తించినట్లు చెప్పింది. ఎవరికైనా చెపితే చంపేస్తానని బెదిరించాడు. దీంతో భయంతో ఆ బాలిక కుటుంబసభ్యులకు చెప్పలేదు. అయితే ఈ విషయాన్ని బాలిక పాఠశాల ఉపాధ్యాయునికి చెప్పడంతో స్థానిక పెద్దల దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామపెద్దలు ఆ వ్యక్తిని మందలించి వదిలివేసినట్లు తెలిసింది. అయితే తల్లీ, తండ్రీలేని పిల్లను అత్యాచారం చేస్తే మందలించి వదిలివేయడం ఏంటని సత్యవేణితోపాటు గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో దాసు ఆగడాలు ఎక్కువయ్యాయని, మరో బాలికకు ఇలా జరక్కుండా కామాంధున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేసారు. విషయం తెలుసుకున్న మాతా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అక్కడకు చేరుకుని ఘటనపై ఆరా తీసారు. ఎట్టకేలకు సత్యవేణి ఫిర్యాదు మేరకు దాసుపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యన్నారాయణ తెలిపారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించామన్నారు.

## పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు అభివృద్ధి చేసింది మేమే

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం, మహి, సెప్టెంబర్ 21 : పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అభివృద్ధిపై ఎక్కడైనా ప్రజల ముందు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలోని అలికాం--బత్తిలి, జగన్నాధపురం--సరుబుజ్జిలి మధ్య రూ.13.46 కోట్ల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును స్థానిక ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లతో కలిసి కేంద్ర మంత్రి ప్రారంభించారు. అనంతరం కూడలిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. "కనెక్టివిటీతోనే అభివృద్ధి" అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రహదారులు, మౌలిక వసతులను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తోందన్నారు. సరుబుజ్జిలి రహదారి విమానాలు దిగే రన్‌వేలా అద్భుతంగా సిద్ధమైందని పేర్కొన్నారు. స్పష్టమైన కార్యాచరణతో సరుబుజ్జిలి మండలాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌ను స్థానికంగా అమలు చేస్తామని తెలిపారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిన ఘనత టీడీపీ--జనసేన--బీజేపీ కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. గత 25 ఏళ్లలో కేవలం ఏడు సంవత్సరాలు మాత్రమే టీడీపీ అధికారంలో ఉందని గుర్తుచేశారు. ఎవరు ఎంతకాలం అధికారంలో ఉన్నారు.. ఎవరు మంత్రులుగా పనిచేశారు అన్నది ప్రజలకు తెలుసన్నారు. ప్రెస్‌మీట్లలో హడావుడి చేసే నేతలు ప్రజల ముందుకు వచ్చి వాస్తవాలు మాట్లాడాలని రామ్మోహన్ నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మౌలిక వసతులు, తాగునీరు, సాగునీటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాకు ప్రస్తుతం అనేక ప్రాజెక్టులు వరుసగా వస్తున్నాయని కేంద్ర మంత్రి అన్నారు. అతి త్వరలో మూలపేట పోర్టును పూర్తి చేస్తామని, పలాస ఎయిర్‌పోర్టు కూడా కార్యరూపం దాల్చుతుందని ధీమా వ్యక్తం చేశారు. నేరడి బ్యారేజీ, రెండో కేంద్రీయ విద్యాలయం, శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతికి రైలు, రైల్వే జోన్ వంటి గతంలో అసాధ్యంగా భావించిన అనేక కార్యక్రమాలను సాకారం చేస్తున్నామని తెలిపారు. జిల్లా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివ్వల సూర్యనారాయణ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు అంబాల్ల రాంబాబు, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, వంశధార ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అరవల రవీంద్ర, సనపల డిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిమళం.. పీఠికాపుర వనం ఆవిష్కారం



పిఠాపురం, మహి న్యూస్, సెప్టెంబర్ 21 : పిఠాపురం పట్టణ, నియోజకవర్గ ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంతోపాటు, పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో అభివృద్ధి చేసిన 'పీఠికాపుర వనం' నగర వనాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం నగర వనంలో మొక్క నాటి, పీఠికాపురవన ప్రారంభ సూచకంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ నగర వన్ యోజన పథకం కింద సుమారు రూ. 1.83 కోట్ల వ్యయంతో ఆరు ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన ఈ నగరవనం పిఠాపురం పట్టణానికి సరికొత్త హరిత సొబగులను అద్దింది. గతంలో పూర్తిగా డంపింగ్ యార్డుగా, అపరిశుభ్రతకు నెలవుగా ఉన్న ప్రాంతం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో నేడు పచ్చదనపు పరిమళాలు వెదజల్లుతూ, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే నగరవనంగా మారింది. పిఠాపురంకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని నగరవనంలో ఆహ్లాదం, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా తీర్చిదిద్దారు. అందులో ముఖ్యంగా నక్షత్రవనం, శివపంచాయతన వనం సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అటవీ శాఖ అధికారులు ఈ రెండింటి ప్రాధాన్యతను పవన్ కళ్యాణ్‌కు వివరించారు. 27 నక్షత్రాలకు ప్రతీకగా నిలిచే ఉసిరి, మేడి, మోదుగ, కొండమామిడి, పిప్పలి, వెదురు, రావి, మఱ్రి, జాతి జువ్వి, దేవదారు, పనస, జిల్లేడు, జమ్మి, విప్ప, వేప తదితర రకాల మొక్కలను ఒక వరుస క్రమంలో నాటగా, ప్రతి మొక్కను ఉప ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. శివ స్వరూపమైన మారేడుతో పాటు వినాయకుడు, విష్ణువు, అమ్మవారు, సూర్యభగవానుడి స్వరూపాలైన మొక్కలను శివ పంచాయతనంగా ఏర్పాటు చేశారు. కార్తీక మాసంతోపాటు ప్రత్యేక దినాల్లో ఈ మొక్కలకు ప్రదక్షిణ చేయడం ద్వారా ఆయా దేవతల ప్రదక్షిణ పుణ్యం ప్రాప్తిస్తుందని వివరించారు. ప్రతి మొక్కకు శాస్త్రీయ నామం, వాడుకలో ఉన్న పేరుతో బోర్డులు ఏర్పాటు చేశారు. అనంతరం 70 సెంట్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన మియావకీ ఫారెస్ట్ ప్లాంటేషన్‌ను, బటర్‌ఫ్లై పార్కును, నగరవనం మధ్యన ఉన్న భారీ కొలనును ఉప ముఖ్యమంత్రి తిలకించారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలను పెంచుతూ వేగంగా పచ్చదనాన్ని అభివృద్ధి చేసే విధంగా మియావకీ పద్ధతిలో చిట్టడవిని నాటారు. బాక్స్ క్రికెట్, ప్లే కోర్ట్స్ లాంటి మరిన్ని ఆకర్షణలు నగరవనానికి జోడించనున్నారు. పిఠాపురం ప్రజలతోపాటు ఆధ్యాత్మిక సందర్శనార్థం ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని పంచే విధంగా మరింత సర్వాంగ సుందరంగా నగర వనాన్ని తీర్చిదిద్దాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం గతంలో డంపింగ్ యార్డుగా ఉన్నప్పుడు ఆ ప్రదేశం ఎలా ఉండేది? దాన్ని ఎంత కష్టపడి నగరవనంగా తీర్చిదిద్దారో వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని పవన్ కళ్యాణ్ తిలకించారు. ఈ సందర్భంగా పీఠికాపుర వనాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేసిన అధికారులను అభినందించారు. కేంద్ర ప్రభుత్వ నగర వన్ యోజన పథకం సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ పట్టణాల్లో నగర వనాలు అభివృద్ధి చేస్తున్నారు. రూ. 36 కోట్లతో ఏర్పాటు చేసిన 18 నగర వనాలను ఇటీవల పవన్ కళ్యాణ్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, కౌడా ఛైర్మన్ తలాటం సత్య, రాష్ట్ర అటవీ శాఖ ఐటీ సలహాదారు పెన్నమరెడ్డి నాగబాబు, పడా పీడీ శివరాం ప్రసాద్, సీసీఎఫ్ జ్యోతి, కాకినాడ డీఎఫ్ఓ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## జి వి ఎస్ రెసిడెన్సిలో అగ్నిప్రమాదం

### రూ. లక్షల్లో ఆస్థినష్టం..తప్పినప్రాణాపాయం



యానాం, మహి న్యూస్, సెప్టెంబర్ 21: యానాం బైపాస్ రహదారిలో ఉన్న జివిఎస్ రెసిడెన్సీలో సోమవారం తెల్లవారుఘామున ఘార అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో లక్షలాది రూపాయిల మేర ఆస్థినష్టం సంభ వించింది. అయితే రెసిడెన్సీ గదుల్లో నిద్రపోతున్నవారికి ఎటుంటి హానీ జరగకుండా ప్రాణాపాయం. తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. యానాం అగ్నిమాపకదళ అధికారి ఎల్ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం బైపాస్ రహదారిలో ఉన్న జివిఎస్ రెసిడెన్సీలో బార్ పై భాగంలో ఉన్న రెస్టారెంట్ విభాగంలో తెల్లవారుఘామున 4 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించిందనే సమాచారంతో హుటాహుటిన ఘటనాస్థలానికి వెళ్లినట్లు ఫైన్ఇంజనసహాయంతో ఎగిసిపడుతున్న అగ్నికీలలను ఆర్పివేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రెస్టారెంట్ భాగంలో ఉన్న సెంట్రల్ ఏసీ వ్యవస్థతోపాటు ఖరీదైన సుమారు 80 కుర్చీలు, 20 టేబుల్స్ ఖరీదైన ఫర్నీచర్ అగ్నికి ఆహుతైనట్లు తెలిపారు. ఎయిర్కండిషన్ వ్యవస్థలో ఉన్న గ్యాస్ సైతం బయటకు రావడంతో ప్రమాదతీవ్రతపెరిగిందన్నారు. ఈ నేపధ్యంలో లాడ్జి గదుల్లో నిద్రలో ఉన్న వారినందరిని అలర్ట్ చేసి తక్షణం వారినందరిని పైభాగం నుంచి కిందకు పంపించి వేసారు. తెల్లవారుఘామున జరగడంతో స్థానికులు




స్పందించి సమాచారాన్నిఅగ్నిమాపదళం కు చేరవేయడంతో అగ్నిమాపకదళ సిబ్బంది ప్రకాష్, గిరి, కుటుంబరావు,కిరణ్, ఎల్ఎఫ్ జానకిరామయ్య తక్షణం స్పందించి మంటలు వ్యాపించకుండా ఆర్పివేయడంతో ఘోరప్రమాదం తప్పింది. అయితే ఈ ప్రమాదం కారణంగా విద్యుత్షార్ట్సర్క్యూట్ అని ప్రాథమికంగా భావిస్తున్నట్లు తెలిపారు. నష్టం లక్షల్లో ఉంటుందని దానిని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

## కనకాలపేటలో ఘనంగా అఖండ దీపారాధన



యానం, మహి న్యూస్, సెప్టెంబర్ 21: కేంద్రపాలిత ప్రాంతమైన యానం శివారు కనకాలపేట ఏడుగురాయి వద్ద కొలువై ఉన్న శ్రీ బాల గణపతి స్వామివారి నాలుగవ గణపతి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మహోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో అఖండ దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు అఖండ దీపాన్ని వెలిగించారు. గణపతి నవరాత్రుల తొమ్మిది రోజుల పాటు భక్తుల సహకారంతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. అఖండ దీపారాధన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి.

## కనకాలపేట గణపతి నగర్లో ఘనంగా సామూహిక కుంకుమ పూజలు



యానం, మహి న్యూస్, సెప్టెంబర్ 21: కేంద్ర పాలిత ప్రాంతమైన యానం శివారు కనకాలపేట గ్రామంలోని గణపతి నగర్‌లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి 17వ గణపతి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. కవల గణపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు ఆలయంలో సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గ్రామంతో



పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## చెట్లు నరికివేతపై విజిలెన్స్ విచారణ జరపాలి



తిరుపతి, సెప్టెంబర్ 21, మహి న్యూస్: ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ తిరుపతి జిల్లా ఓజిలి మండలం సగుటూరు చెరువులోని వేలాది చెట్లను అక్రమంగా నరికివేసిన ఘటనపై ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ భారీ వృక్షాల దోపిడీపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరిపించాలని కోరుతూ మానవ హక్కుల సంఘం నాయకుడు అన్నవరం మస్తానయ్య సోమవారం తిరుపతిలో జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా పలువురు హక్కుల సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన ఈ వినతిపత్రాన్ని అందజేశారు. సగుటూరు పంచాయతీ పరిధిలోని వీర్లగునపాడుకు చెందిన సామాజిక కార్యకర్త, హక్కుల నేత అన్నవరం మస్తానయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, చెరువు కట్టమీద చెట్లకు సంబంధించి అధికారికంగా వేలం ప్రక్రియ పూర్తికాకముందే, నిబంధనలకు విరుద్ధంగా సుమారు రూ. 40 లక్షల విలువైన వేలాది వృక్షాలను నరికి తరలించేశారని ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన లక్షలాది రూపాయల ఆదాయాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా పక్కదారి పట్టించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఇరిగేషన్ మరియు పంచాయతీ రాజ్ అధికారుల సమ్మతి, ప్రమేయం లేకుండా ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరగడం సాధ్యం కాదని, ఇందులో అధికారుల హస్తంపై బలమైన అనుమానాలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ భారీ కుంభకోణానికి బాధ్యులైన ఎంతటి వారినైనా వదలకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హక్కుల సంఘాల నేతలు డిమాండ్ చేశారు. గతంలోనూ పలు సామాజిక సేవా రంగాలలో చురుగ్గా పనిచేసిన మస్తానయ్యతో పాటు, భారీ సంఖ్యలో తరలివచ్చిన ఇతర మానవ హక్కుల సంఘాల ప్రతినిధులు ఈ దోపిడీ వెనుక ఉన్న వాస్తవాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టిన వారిపై తక్షణమే స్పందించి ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని వారు జిల్లా యంత్రాంగాన్ని కోరారు.

## గురజాడ జయంతి సందర్భంగా ఘన నివాళులు





అనంతపురం, సెప్టెంబర్ 21, (మహి న్యూస్): అనంతపురం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రముఖ కవి, రచయిత, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. మలోల పాల్గొని గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ.. గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి, సమాజ సంస్కరణకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలోని మూఢనమ్మకాలు, సామాజిక దురాచారాలను తన రచనల ద్వారా ఎత్తిచూపి ప్రజల్లో చైతన్యం కల్పించారని తెలిపారు. తెలుగు భాషను ప్రజలకు మరింత చేరువ చేస్తూ వ్యవహారిక భాషకు ప్రాధాన్యత కల్పించడంలో గురజాడ కృషి విశేషమైనదని పేర్కొన్నారు. గురజాడ రచనలు నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తూ, సామాజిక చైతన్యానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రమణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి అలెగ్జాండర్, సమన్వయ విభాగం సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, రియాజ్, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## 70 ఎకరాల్లో ముందస్తు వర్షాధార సాగు పరిశీలన





అనంతపురం, సెప్టెంబర్ 21, (మహి న్యూస్): అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కోటంక గ్రామ పరిధిలో 70 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన ముందస్తు వర్షాధార విత్తన సాగును ఏపీసీఎన్ఎఫ్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు డా. విజయకుమార్, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పరిశీలించారు. కాంపాక్ట్ బ్లాక్ విధానంలో చేపట్టిన ప్రీ-మాన్‌సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్) సాగు విధానం, పంటల సాగులో అనుసరిస్తున్న పద్ధతులు, రైతులకు కలిగే ప్రయోజనాలపై వారు రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ అనుభవాలను అధికారులతో పంచుకున్నారు. వర్షాధార ప్రాంతాల్లో తక్కువ పెట్టుబడితో సాగు, నేలలో తేమ సంరక్షణ, పంటల ఉత్పాదకత పెంపు వంటి అంశాలపై అధికారులు రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిటీ అండ్ ఐఓ లక్ష్మణ్ నాయక్, ఎస్పీఎం డా. నవీన్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, వ్యవసాయశాఖ ఏడీ వెంకట్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, మాజీ సర్పంచ్ ఎర్రిస్వామి, రైతులు జయరాములు, సుబ్బయ్య, కృష్ణయ్య, మహిళా రైతులు మానస, నందిని తదితరులు పాల్గొన్నారు.





## సర్వజనాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### ఓపీ విభాగాల్లో హెచ్‌ఓడీలు లేకపోవడంపై అసంతృప్తి

### వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం



అనంతపురం, సెప్టెంబర్ 21 (మహి న్యూస్)అనంతపురం జిల్లా కేంద్రంలోని సర్వజనాస్పత్రిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వివిధ వార్డులు, ఓపీ విభాగాలను పరిశీలించి రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓపీ విభాగాల్లో హెచ్‌ఓడీలు అందుబాటులో లేకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను వివరణ కోరారు. ఆస్పత్రిలో 560 పడకలు మాత్రమే ఉన్నప్పటికీ 1,200 మందికి పైగా ఇన్‌పేషెంట్లు చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రతిరోజూ 2,000 నుంచి 2,300 మంది వరకు ఓపీ సేవలు పొందుతున్నారని, సోమవారం రోజుల్లో ఈ సంఖ్య 3,000 వరకు ఉంటుందని చెప్పారు. జిల్లా నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు వైద్యం కోసం వస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది, ఇతర సౌకర్యాలు సరిపోవడం లేదన్నారు. అదనపు సిబ్బంది, అవసరమైన సౌకర్యాలు కల్పించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ నిధులను వినియోగించి ఆస్పత్రిలో మదర్ మిల్క్ బ్యాంక్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆస్పత్రిలో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు వస్తున్నాయని, సిబ్బంది కొరత కారణంగా సమస్య ఏర్పడుతోందని, త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ తనిఖీలో ఆస్పత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

### అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి: జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్




అనంతపురం, సెప్టెంబర్ 21 (మహి న్యూస్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌కు వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌లో జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 591 అర్జీలు అందగా, రెవెన్యూ క్లినిక్‌కు సంబంధించి 269, ఇతర సమస్యలకు సంబంధించి 322 అర్జీలు వచ్చాయి. అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న జాయింట్ కలెక్టర్, వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని, పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఏ.మలోల, ప్రత్యేక ఉప కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 25న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

### అక్టోబర్ 5న మాప్‌అప్ రోజున కూడా మాత్రలు అందించాలి

అనంతపురం, సెప్టెంబర్ 21, (మహి న్యూస్): జిల్లాలో ఈనెల 25న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సి. విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో అవసరమని, నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాల్సిన బాధ్యతను అధికారులు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహణపై సంబంధిత అధికారులతో జేసీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్, గోడపత్రికలను జిల్లా రెవెన్యూ అధికారి ఎ. మలోల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి విడుదల చేశారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వృత్తి విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు తదితర కేంద్రాల్లో పిల్లలకు భోజనం అనంతరం ఆల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. 2 నుంచి 19 సంవత్సరాల వయసు పిల్లలకు 400 మిల్లీగ్రాముల మాత్రను, 1 నుంచి 2 సంవత్సరాల వయసు పిల్లలకు 200 మిల్లీగ్రాముల మాత్రను అందించాలని తెలిపారు. నులిపురుగుల కారణంగా పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి తగ్గడం, అలసట, కడుపునొప్పి, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జేసీ తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 5,99,852 మంది 1 నుంచి 19 సంవత్సరాల వయసు పిల్లలు, విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాత్రలు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలకు ముందుగానే చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ, సంక్షేమశాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. ఈనెల 25న ఏదైనా కారణంతో నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు అక్టోబర్ 5న నిర్వహించే మాప్‌అప్ రోజున ఆల్బెండజోల్ మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీఈఓ అయూబ్ హుస్సేన్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి సి. సాజిదా బేగం, ఆర్బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి డా. విష్ణుమూర్తి, డీవీఈఓ గురవయ్య, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆర్ఐఓ వెంకట రమణ నాయక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## పోషణ వల్లనే తల్లి బిడ్డల భవిత... సిడిపిఓ లలితమ్మ

### నాగుల గూడెం తాండా లో పోషణ్ మాసం- 2026 అవగాహన కార్యక్రమం.



అనంతపురము/శింగనమల, సెప్టెంబర్ 21: (మహి న్యూస్): మంచి పోషక ఆహారం వల్లనే తల్లి బిడ్డల ఆరోగ్యకరమైన సాధ్యమని ఐసిడిఎస్ సిడిపిఓ సింగనమల ప్రాజెక్టు అధికారి లలితమ్మ తెలిపారు. సోమవారం సింగనమల మండల పరిధిలోని నాగులగుడ్డం తాండా లోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం సాయంత్రం జాతీయ పోషణ మాసోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిక ఆహారం ద్వారా కలిగే ప్రయోజనాలను గర్భిణీలకు, పిల్లల తల్లులకు, బాలింతలకు మరియు కిషోర్ బాలికలకు సిడిపిఓ అవగాహన కల్పించారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమల్లో భాగంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ద్వారా గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు పోషక ఆహార విలువల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి సంవత్సరం జాతీయ పోషణ్ మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 రోజులపాటు పోషక ఆహారం ఆరోగ్యం బాలల అభివృద్ధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా అవగాహన ర్యాలీలు, ఆహారంలో తీసుకోవాల్సిన వైవిధ్యం , ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాల వినియోగం తాజా వేడి వంటకాలు తదితర వాడకంపై ప్రాధాన్యత అంశాల గురించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ అవగాహన కార్యక్రమాల్లో సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడంతోపాటు అంగన్వాడి మానిటరింగ్ కమిటీల పాత్రను కూడా వివరించడం జరుగుతున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ బాల్య అభివృద్ధి మరియు విద్య , ప్రధానమంత్రి మాతృ వందన యువజన, మిషన్ వాత్సల్య, ప్రీ స్కూల్, పోషక ఆహార పంపిణీ తదితర పథకాలు అర్హులందరికీ ఈ పథకం అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోషక ఆహార ప్రాముఖ్యతను ప్రతి కుటుంబానికి చేరే విధంగా సింగనమల నియోజకవర్గం పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా అన్ని అంగన్వాడీలలో ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన అంగన్వాడీ- మన బాధ్యత అనే నినాదంతో పౌష్టిక ఆహారం ఆరోగ్యం బాలల వికాసం మరియు సమాజ భాగస్వామ్యంపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పౌష్టిక ఆహారంతో ఆరోగ్యక జీవితం బాలల సమగ్ర ఎదుగుదలకు మన సహకారం, ప్రతి బిడ్డకు ప్రేమతో పూర్తి సంరక్షణ ఆరోగ్యమైన బిడ్డ రేపటి బలమైన భారత్ మాతృ ఆరోగ్యం సురక్షితమైన బాల్యం అనే అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో వైవిధ్యభరిత పోషక ఆహార ప్రదర్శన ఏర్పాటుచేసి తద్వారా తల్లులకు గర్భిణీలకు అవగాహన కల్పించడంతోపాటు బాలామృతం ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పనా అంగన్వాడి టీచర్లు జయలక్ష్మి లక్ష్మీదేవి రోగెమ్మ, నాయకులు సుదర్శన్ నాయక్ లక్ష్మణ్ నాయక్, ప్రధాన ఉపాధ్యాయురాలు మహేంద్ర మణి , హెల్త్ ఎడ్యుకేటర్ రామాంజనేయులు తాండ కాలనీవాసులు మరియు ఐసిడిఎస్ లబ్ధిదారులు పాల్గొనటం జరిగింది.



## ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పీఎండీఎస్‌తో సాగు ఎంతో ఉపయోగం

### 30 ఎకరాల ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన ఆర్ఎస్ఎస్ ఈవీసీ విజయ్‌కుమార్, కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, సెప్టెంబర్ 21 (మహి న్యూస్): తక్కువ వర్షపాతం, ఎల్‌నినో పరిస్థితుల్లో భూమిలో తేమను సంరక్షించుకుంటూ సాగు కొనసాగించేందుకు పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆర్ఎస్ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. కుదేరు మండలం కుదేరు గ్రామ పరిధిలో పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ ద్వారా సాగు చేస్తున్న 30 ఎకరాల క్షేత్రాన్ని సోమవారం వారు పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంటల పరిస్థితి, వర్షపాతం, భూమిలో తేమ నిల్వ, సాగు విధానం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 5 ఎకరాల విస్తీర్ణంలో పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ విత్తన గుళికలతో విత్తనాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. తక్కువ వర్షపాతం ఉన్నప్పటికీ భూమిలో తేమను కాపాడుకుంటూ పంటలను సాగు చేసుకునే విధానాన్ని రైతులకు వివరించారు. కుదేరు మండలంలో పలువురు రైతులు నెల రోజుల్లోపు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలోకి మారేందుకు ముందుకు వచ్చారు. ఎల్‌నినో పరిస్థితుల్లో తక్కువ వర్షపాతం ఉన్నప్పటికీ పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ ద్వారా సాగు కొనసాగించడం అభినందనీయమని విజయ్‌కుమార్ అన్నారు. భూమిలో తేమను సంరక్షించడంతో పాటు పంటల వైవిధ్యాన్ని పెంచి ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, ఆర్ఎస్ఎస్ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## విట్టల్ నగర్‌లో వైభవంగా వినాయక చవితి వేడుకలు

### భక్తిశ్రద్ధలతో నిత్య పూజలు.. గణనాథుని దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు



కర్నూలు, సెప్టెంబర్ 21 (మహి న్యూస్):: కర్నూలు నగరంలోని విట్టల్ నగర్‌లో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. గణనాథుని విగ్రహాన్ని సుందరంగా అలంకరించి ప్రతిష్ఠించిన నిర్వాహకులు ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో వేద మంత్రోచ్ఛారణల నడుమ అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించడంతో విట్టల్ నగర్ పరిసర ప్రాంతం భక్తి శోభతో కళకళలాడుతోంది. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని దర్శించుకునేందుకు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. భక్తులు గణనాథునికి పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు సమర్పించి తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని కోరుకుంటున్నారు. చిన్నారులు, మహిళలు, యువత ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటుండటంతో ప్రాంతంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విఘ్నేశ్వరుని కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్వతి, ఉమాదేవి, సావిత్రి, రమాదేవి, శిరీష, లతా, వీణ, నీలాంచిక, రాజేశ్వరి, కళ్యాణమ్మ, రాజలక్ష్మి, మాధవి, వరలక్ష్మి, జయలక్ష్మి, శ్రీలక్ష్మి, భాను, సన్నీ, ప్రదీప్, మల్లికార్జున, చంద్రమోహన్, రామయ్య చౌదరి, శోభారాణి, సాయి చరణ్, ఈశ్వర్, హరి, అరుణ్, నాగేంద్ర, చైతన్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 25న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

### 1 నుంచి 19 ఏళ్లలోపు విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రలు అందించాలి

### అంగన్‌వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో కార్యక్రమం నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



కర్నూలు, సెప్టెంబర్ 21: (మహి న్యూస్): జిల్లావ్యాప్తంగా సెప్టెంబర్ 25న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వైద్య, విద్యా శాఖల అధికారులను ఆదేశించారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు, విద్యార్థులందరూ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహణపై సోమవారం కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు, విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేస్తోందన్నారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో సంబంధిత శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అర మాత్ర, 3 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారికి ఒక అల్బెండజోల్ మాత్ర ఇవ్వాలని సూచించారు. నులిపురుగుల వల్ల విద్యార్థుల్లో చదువుపై ఏకాగ్రత తగ్గడం, రక్తహీనత, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ద్వారా పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కామేశ్వర ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నవయుగ వైతాళికుడు గురజాడ



గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 21: నవయుగ వైతాళికుడు, మహాకవి గురజాడ వెంకట అప్పారావు అని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అన్నారు. గురజాడ వెంకట అప్పారావు 164వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. గురజాడ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాకవి గురజాడ వెంకట అప్పారావు తెలుగు సాహిత్యానికి, సామాజిక సంస్కరణలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గురజాడ రచనలు సమాజంలో మార్పుకు, ప్రజల్లో చైతన్యానికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అంటూ గురజాడ అందించిన సందేశం నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాల నిర్మూలనకు గురజాడ చేసిన కృషి సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వ్యవహారిక భాషా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గురజాడ ఆశయాలను భావితరాలకు అందించేందుకు, ఆయన సాహిత్యాన్ని, సామాజిక సందేశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురజాడ రచనలు సమాజంలో చైతన్యాన్ని నింపి, ప్రజల్లో సామాజిక మార్పుకు బాటలు వేశాయని అన్నారు. సామాజిక సమానత్వం, మూఢనమ్మకాల నిర్మూలన వంటి అంశాలపై గురజాడ అందించిన సందేశాలు ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం ఇప్పటి సమాజానికి కూడా ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సి.ఇ.ఓ పి.వి.వి సత్యనారాయణ, పర్యాటక శాఖ అధికారి రమ్య, జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# నవయుగ వైతాళికుడు గురజాడ



నరసరావుపేట,మహి న్యూస్ సెప్టెంబర్ 21: నవయుగ వైతాళికుడు, మహాకవి గురజాడ వెంకట అప్పారావు అని జిల్లా సంయుక్త కలెక్టర్ సంజన శ్రీ హర్ష అన్నారు. గురజాడ వెంకట అప్పారావు 164వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని పీజీ ఆర్ ఎస్ హాల్ లో సోమవారం ఘనంగా జరిగాయి. గురజాడ చిత్ర పటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ మహాకవి గురజాడ వెంకట అప్పారావు తెలుగు సాహిత్యానికి, సామాజిక సంస్కరణలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గురజాడ రచనలు సమాజంలో మార్పుకు, ప్రజల్లో చైతన్యానికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అంటూ గురజాడ అందించిన సందేశం నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాల నిర్మూలనకు గురజాడ చేసిన కృషి సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వ్యవహారిక భాషా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గురజాడ ఆశయాలను భావితరాలకు అందించేందుకు, ఆయన సాహిత్యాన్ని, సామాజిక సందేశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురజాడ రచనలు సమాజంలో చైతన్యాన్ని నింపి, ప్రజల్లో సామాజిక మార్పుకు బాటలు వేశాయని అన్నారు. సామాజిక సమానత్వం, మూఢనమ్మకాల నిర్మూలన వంటి అంశాలపై గురజాడ అందించిన సందేశాలు ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం ఇప్పటి సమాజానికి కూడా ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పులిచింతల డిప్యూటీ కలెక్టర్ , రెవెన్యూ డివిజనల్ అధికారి బాలకృష్ణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.






# జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

## ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



గుంటూరు, సెప్టెంబర్ 21, (మహి న్యూస్:): గుంటూరులో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ (ఉర్దూ బాలుర) విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. యోగా అసోసియేషన్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో మున్నంగి ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో వివిధ విభాగాల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చేశారు. ఈ పోటీల్లో మొత్తం ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. 14--18 సంవత్సరాల విభాగంలో ఇద్దరు, 8--14 సంవత్సరాల విభాగంలో ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయి యోగా పోటీలు అక్టోబర్ 10, 11 తేదీల్లో నెల్లూరు జిల్లా కావలిలో నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. రజిని, శారీరక విద్యా ఉపాధ్యాయుడు ఆర్. శ్రీనివాసులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# గణేష్ నిమజ్జన విజయవంతానికి సహకరించాలి

## మూడు ఘాట్లలో ఏర్పాట్లు పూర్తి

## కేసీ కెనాల్ వద్ద 5 అడుగులలోపు విగ్రహాలకే అనుమతి

## 15 క్రేన్లు, ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు



కర్నూలు, సెప్టెంబర్ 21: (మహి న్యూస్): కర్నూలు నగరంలో నాలుగు దశాబ్దాలుగా వైభవంగా కొనసాగుతున్న గణేష్ నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. భక్తులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు అధికార యంత్రాంగానికి పూర్తిగా సహకరించాలని కోరారు. సోమవారం కమిషనర్ కేసీ కెనాల్ వినాయక ఘాట్, నన్నూరు టోల్ ప్లాజా, ఉలిందకొండ వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ తీరంలో ఏర్పాటు చేసిన నిమజ్జన ఘాట్‌లను పరిశీలించారు. అనంతరం వినాయక ఘాట్ వద్ద గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కార్యాలయంలో కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు ఘాట్ల వద్ద 15 క్రేన్లు, ప్రత్యేక లైటింగ్, మైకులు, మెటల్ రోడ్లు తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కేసీ కెనాల్ వినాయక ఘాట్‌ను ముందుగానే అభివృద్ధి చేసి సీసీ రహదారి, మెట్లు, బండ్, డ్రెయిన్, రాతి నిర్మాణాలు, ఫెన్సింగ్ వంటి పనులు చేపట్టినట్లు వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు డస్ట్‌బిన్లు, చెత్త సేకరణ ట్రాలీలు, ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

### కేసీ కెనాల్ వద్ద 5 అడుగులలోపు విగ్రహాలకే అనుమతి

కేసీ కెనాల్‌లో నీరు లేకపోవడంతో సుమారు 600 మీటర్ల పొడవున ట్యాంకు తరహాలో గోడలు నిర్మించి, అశోక్‌నగర్ పంప్‌హౌస్ నుంచి వచ్చే నీటిని వినాయక ఘాట్‌కు తరలించినట్లు కమిషనర్ తెలిపారు. నీటి ప్రవాహం పరిమితంగా ఉన్నందున కేసీ కెనాల్ వద్ద 5 అడుగులలోపు విగ్రహాలకే నిమజ్జనానికి అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. 5 అడుగులకు పైగా ఉన్న విగ్రహాల కోసం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలో, ఉలిందకొండ వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ తీరంలో ప్రత్యామ్నాయ నిమజ్జన ఘాట్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### పూజా సామగ్రిని మండపాల వద్దే వదిలేయాలి



వినాయక విగ్రహాలతో పాటు పూల దండలు, పులిహోర, ఇతర పూజా సామగ్రిని ఘాట్‌ల వద్దకు తీసుకురావద్దని కమిషనర్ సూచించారు. విగ్రహాన్ని మాత్రమే నిమజ్జనానికి తీసుకురావాలని, పూజా సామగ్రిని మండపాల వద్దే వదిలేయాలని కోరారు. నిమజ్జన ప్రాంతాల్లో చిన్నారులను క్రేన్ల సమీపానికి, నీటిలోకి పంపకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేందుకు భక్తులు, నిర్వాహకులు నగరపాలక సంస్థకు సహకరించాలని కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు.

# గురజాడ జయంతి ఘనంగా నిర్వహణ




గుంటూరు, సెప్టెంబర్ 21, (మహి న్యూస్): గుంటూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురజాడ అప్పారావు 164వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ మీటింగ్ హాల్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ భీమనేని వందనా దేవి ఆధ్వర్యంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. గురజాడ అప్పారావు ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రముఖ కవి, రచయిత, నాటకకర్త, సంఘ సంస్కర్తగా విశిష్ట సేవలందించారని తెలిపారు. 'కన్యాశుల్కం' వంటి రచనల ద్వారా సమాజంలోని మూఢనమ్మకాలు, అంటరానితనం, బాల్యవివాహాలు, కన్యాశుల్కం వంటి సామాజిక దురాచారాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని పేర్కొన్నారు.

**"దేశమును ప్రేమించుమన్నా..**
**మంచి అన్నది పెంచుమన్నా..**
**ఒట్టి మాటలు కట్టిపెట్టవోయ్..**
**గట్టి మేలు తలపెట్టవోయ్" అనే గురజాడ సందేశం నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.**

తెలుగు సాహిత్యంలో అభ్యుదయ భావాలకు గురజాడ అప్పారావు బలమైన పునాది వేశారని, ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో రచనలు చేసి సామాజిక మార్పుకు కృషి చేశారని తెలిపారు. "దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అనే సందేశం ద్వారా దేశానికి నిజమైన సంపద ప్రజలేనని చాటి చెప్పారని పేర్కొన్నారు. గురజాడను 'కవి శేఖర', 'అభ్యుదయ కవితా పితామహుడు' వంటి బిరుదులతో సత్కరించారని తెలిపారు. ఆయన సాహిత్యం, సామాజిక చైతన్య భావాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు కందుల ఝాన్సీ లక్ష్మి, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, గ్రంథపాఠకులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

## వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష



నరసరావుపేట, సెప్టెంబర్ 21: (మహి న్యూస్): ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు




పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్షతో పాటు నరసరావుపేట ఆర్డీవో బాలకృష్ణ, సత్తెనపల్లి ఆర్డీవో గోపాలకృష్ణ ప్రజల నుంచి 180 అర్జీలను స్వీకరించారు. వీటిలో రెవెన్యూ క్లినిక్‌కు సంబంధించి 22 అర్జీలు ఉన్నాయి. గురజాల నుంచి 7, సత్తెనపల్లి నుంచి 8, నరసరావుపేట నుంచి 7 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ నిర్వహించాలని సూచించారు. నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించి, పెండింగ్‌కు అవకాశం లేకుండా చూడాలన్నారు. మళ్లీ అదే సమస్యపై అర్జీదారుడు ఫిర్యాదు చేసే పరిస్థితి రాకుండా నాణ్యతతో పరిష్కారం అందించాలని ఆదేశించారు.

### వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

వృద్ధులు, దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుంచి వస్తున్నందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.

### క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల అభిప్రాయాలు




ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పౌరుల అభిప్రాయాల క్యూఆర్ కోడ్‌ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ సమస్య పరిష్కారంపై అభిప్రాయాన్ని తెలియజేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను ఎప్పటికప్పుడు పరిశీలించి, ప్రభుత్వ సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని సంయుక్త కలెక్టర్ తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు విస్తృతంగా పర్యటించాలి



గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 21 : నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు విస్తృతంగా పర్యటించాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు విస్తృతంగా పర్యటించడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెన్నులు గమనించాలన్నారు. లోపాలను గమనిస్తే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు మంచి సేవలు అందాలనేది ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా సేవలు అందించాలని స్పష్టం చేశారు. ప్రజల నుండి అందే అర్జీలు సత్వరం పరిష్కరించాలని, వాటిపై శ్రద్ధ వహించాలని అన్నారు. రీ సర్వే జరిగే ప్రాంతాల్లో ప్రజల ఇకెవైసి గ్రౌండ్ ట్రూతింగ్ సమయంలో కచ్చితంగా చేయాలని ఆదేశించారు. పింఛన్లకు కొత్తగా అందిన దరఖాస్తులు తక్షణం విచారణ చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ లో విచారణ చేపట్టాల్సిన నోటీస్ లపై త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికలలో ఓటరుగా ఉపాధ్యాయులు నమోదు చేసుకోవాలని తెలిపారు. వీబీ జి రామ్ జి పథకం కింద వేతనదారుల సంఖ్య పెంచాలన్నారు. ఈ అంశంలో ఇతర జిల్లాలు మెరుగైన ప్రగతి కనబరుస్తున్నాయని తెలిపారు. మన మిత్రలో వచ్చే దరఖాస్తులకు వెంటనే స్పందించాలని ఆదేశించారు. అన్ని రంగాల్లో జిల్లా మంచి ప్రగతిలో ఉండుటకు ప్రతి శాఖ కృషి చేయాలని అన్నారు.

### 25న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించాలి

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఈ నెల 25వ తేదీన నిర్వహించాలన్నారు. "జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం"

లో బాగంగా జిల్లాలో గల 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల దాదాపు 4,62,714 మంది బాల బాలికలకు అంగన్వాడీ, ప్రభుత్వ , ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలలో చదివే విద్యార్ధిని విద్యార్ధులకు, విద్యా సంస్థల బయట ఉన్న వారికి, కౌమార బాల బాలికలకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రాలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. దీనిని పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికలలో ఓటరుగా ఉపాధ్యాయులు నమోదు చేసుకోవాలని తెలిపారు. గతంలో తయారు చేసిన ఓటరు జాబితాను పరిగణనలోకి తీసుకోవడం జరగదని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ కొత్తగా ఓటరుగా నమోదు కావాల్సిందేనని చెప్పారు. కృష్ణ - గుంటూరు ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల ప్రస్తుత హోదా 2027 మార్చి 29వ తేదీన ముగుస్తుందన్నారు. కృష్ణ - గుంటూరు ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల నోటిఫికేషన్ ఈ నెల 28వ తేదీన ఉపాధ్యాయ ఓటరు నమోదు కార్యక్రమానికి బహిరంగ నోటీస్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, జిల్లా ఎస్.జి.ఎస్.డబ్ల్యు అధికారి రామలింగేశ్వర రెడ్డి, సమన్వయ అధికారి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 25 న జిల్లావ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం




నంద్యాల, మహి న్యూస్, సెప్టెంబర్ 21 : సెప్టెంబర్ 25వ తేదీన జిల్లావ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. సోమవారం ఉదయం పీజీఆర్ఎస్ హాలు నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పై జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శారదా బాయి, జిల్లా అధికారులతో కలిసి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లల సమగ్ర శారీరక, మానసిక ఎదుగుదలకు, ఆరోగ్యకరమైన బాల్యానికి నులిపురుగుల నివారణ ముఖ్యమైందనీ,ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేసేందుకు ఐదు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, పాఠశాల విద్యా శాఖ, మున్సిపల్ పరిపాలన శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని అర్హులైన పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని 4613 పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాల పరిధిలోని సుమారు 4,46400 మంది పిల్లలు విద్యార్థులకు నివారణ మాత్రలు అందించడమే కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు 200 మి.గ్రా. సగం మాత్రను బాగా పొడి చేసి, నీటిలో కలిపి తాగించాలి. 2 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు 400 మి.గ్రా. నమిలి మింగేలా చూడాలన్నారు. ఖాళీ కడుపుతో కాకుండా భోజనం చేసిన తర్వాత మాత్రమే మాత్రలు వేసుకునేలా చూడాలన్నారు. నులు పురుగులు నివారణ మాత్రమే తీసుకోవడంతోపాటు పిల్లలకు వ్యక్తిగత పరిశు భ్రతను పాటించేలా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఆయా విద్యా సంస్థలు పంపిణీ చేసిన మాత్రల వివరాలను ఏఎన్ఎం, ఎంపీడీవో లాగిన్ లో కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు లేదా అంగన్‌వాడీ కార్యకర్తల ప్రత్యక్ష పర్యవేక్షణలోనే పిల్లలకు అక్కడికక్కడే మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు తీసుకున్న అనంతరం పిల్లల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించేందుకు అవసరమైన వైద్య సిబ్బంది, వైద్య పరీక్షల సౌకర్యాలు అందుబాటులో ఉండాలని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు సాధారణంగా సురక్షితంగా ఉపయోగించబడుతున్నప్పటికీ, నులిపురుగుల భారం ఎక్కువగా ఉన్న కొంతమంది పిల్లల్లో మాత్ర తీసుకున్న అనంతరం స్వల్పంగా వికారం, కడుపునొప్పి లేదా వాంతులు వంటి అసౌకర్యాలు కనిపించే అవకాశం ఉందని తెలిపారు. అలాంటి సందర్భాల్లో భయపడకుండా వెంటనే అక్కడి వైద్య సిబ్బందినీ సంప్రదించాలన్నారు. నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల్లో రక్తహీనతను తగ్గించడంతో పాటు పోషకాహార స్థితి, ఏకాగ్రత మరియు ఆరోగ్యకరమైన శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుందని అధికారులు తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు సెప్టెంబర్ 25న నులిపురుగుల నివారణ మాత్రలు అందేలా పూర్తి సహకారం అందించాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయి అధికారులు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించాలని మధ్యాహ్న భోజనం సమయంలో స్వయంగా పాల్గొని పిల్లలందరికీ నులు పురుగుల నివారణ మాత్రలు అందేలా చూడాలని తెలిపారు. కావున జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల అర్హులైన పిల్లలందరికీ మాత్రలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పోస్టర్ను ఆవిష్కరించారు.

RNI : APTEL/25/A0108
# మహి న్యూస్
www.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com


## ఆలయ సిబ్బంది, అర్చకులు, వేదపారాయణదారులు, వాహన బేరర్లు, మేళం సిబ్బందికి జ్యోతుల నెహ్రూ దంపతుల ఆత్మీయ కానుక





తిరుమల, సెప్టెంబరు 21 మహి న్యూస్: తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తిశ్రద్ధలతో సేవలందిస్తున్న శ్రీవారి ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు, వాహన బేరర్లు, మేళం సిబ్బంది, ఇతర ఆలయ సిబ్బందికి సోమవారం వస్త్ర బహుమానం అందించారు. జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ దంపతులు స్వచ్ఛందంగా ఈ వస్త్ర బహుమానాన్ని అందజేశారు. తిరుమల వైభవోత్సవ మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి చేతుల మీదుగా సిబ్బందికి వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అహర్నిశలు సేవలందిస్తున్న ఆలయ సిబ్బంది సేవలను గుర్తించి, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జ్యోతుల నెహ్రూ దంపతులు వస్త్ర బహుమానం అందించడం అభినందనీయమన్నారు. స్వామివారి సేవలో భాగస్వాములవుతున్న సిబ్బందిని గౌరవించడం ద్వారా వారి సేవా స్ఫూర్తిని మరింత పెంపొందించినట్లవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీవీఎస్వో కే వి మురళీకృష్ణ, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కన్నుల పండుగగా అత్యంత వైభవంగా రథోత్సవం



చిత్తూరు జిల్లా కాణిపాకం సెప్టెంబర్ 21. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూల అలంకరణలు, మధ్యాహ్నం ప్రారంభమైన రథోత్సవ సేవ మేళ తాళాలు, కోలాటాలు, పంజాబీ బ్యాండ్ సెట్, కేరళ వాయిద్యం, దేవత వేషధారణలు, నడుమ కాణిపాకం పురవీధుల్లో సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి వారు రథంపై కొలువు దీని భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , ఈ.వో పెంచల కిషోర్ , బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు, ఉభయదారులు, స్థానికులు, పెద్ద ఎత్తున రథోత్సవ సేవలో పాల్గొన్నారు.

## పెట్టుబడులు, ఉపాధి అవకాశాల కల్పనకు ఐదు సంస్థలతో ఎంఓయూల మార్పిడి

కుప్పం, మహి న్యూస్, సెప్టెంబర్ 21: కుప్పం మునిసిపాలిటీలోని కొత్తపేటలో ఏర్పాటు చేసిన డెవలప్‌మెంటల్ ప్రాజెక్ట్స్ అండ్ ఇనిషియేటివ్స్ గ్యాలరీ సందర్శన అనంతరం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఐదు సంస్థల ప్రతినిధులతో ఎంఓయూల మార్పిడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కింబర్లైట్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో రూ.70 కోట్ల పెట్టుబడితో సంబంధించిన ఎంఓయూ మార్పిడి జరిగింది. దీని ద్వారా సుమారు 140 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. న్యూట్రాజెనిక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కుప్పంలో రూ.350 కోట్ల పెట్టుబడితో ఎంఓయూ చేసుకుంది. దీని ద్వారా సుమారు 300 మందికి ప్రత్యక్ష, 400 పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించింది. పయనీర్ ఎక్స్‌ట్రాక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.67 కోట్ల పెట్టుబడితో ఎంఓయూ చేసుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 250 మందికి ప్రత్యక్ష, 8,000 పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. ఎంగామ్ డెయిరీ ఫుడ్స్ సంస్థ రూ.150 కోట్ల పెట్టుబడితో ఎంఓయూ చేసుకుంది. దీని ద్వారా సుమారు 500 మందికి ప్రత్యక్ష, 900 పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపింది. ప్లాంటేస్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.25 కోట్ల పెట్టుబడితో ఎంఓయూ చేసుకుంది. ఈ సంస్థ ద్వారా సుమారు 125 మందికి ప్రత్యక్ష, 200 పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించింది.

### మన రోవర్ మొబైల్ యాప్ ఆవిష్కరణ

అనంతరం కుప్పం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూపొందించిన 'మన రోవర్' మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.

## నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం
### - యువతకు మెరుగైన ఉపాధి కల్పనకు చర్యలు

తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబర్ 21: రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, జిల్లాలో నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందించడంతో పాటు పరిశ్రమల్లో స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సింగిల్ డెస్క్ విధానంలో జూలై 2026 నుంచి 190 పరిశ్రమలకు సంబంధించి దరఖాస్తులు అందగా, 151 అనుమతులు మంజూరు చేశామని, మరో 32 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉంటే వాటిని సత్వరం పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్టనర్‌షిప్ సమ్మిట్--2025 సందర్భంగా కుదిరిన ఎంఓయూలు, ఎస్ఐపీబీ ద్వారా ఆమోదం పొందిన ప్రాజెక్టుల పురోగతిని సమావేశంలో సమీక్షించారు. పరిశ్రమలు, వాణిజ్య రంగాలకు సంబంధించి మొత్తం 42 ప్రాజెక్టులను సమీక్షించగా, భూమి గుర్తింపు, భూమి కేటాయింపు, ప్రాజెక్టుల అమలు, వివిధ అనుమతులు తదితర అంశాలపై చర్చించారు. జిల్లాలో ఏపీఐఐసీ ద్వారా భూములు కేటాయించిన పరిశ్రమల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. ఇప్పటికే భూములు కేటాయించబడినప్పటికీ పరిశ్రమల స్థాపన పనులు ప్రారంభించని యూనిట్లపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించిన వివిధ శాఖల అనుమతుల విషయంలో పారిశ్రామికవేత్తలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పెట్టుబడులను ఆకర్షించే విధంగా జిల్లాలో అనుకూల పారిశ్రామిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జయకృష్ణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, పిడీ డీఆర్డీఏ , సంబంధిత జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రప్రభ వాహనంపై మురళీ కృష్ణుడి అలంకారంలో శ్రీ మలయప్ప



తిరుమల , సెప్టెంబర్ 21,మహి న్యూస్ : తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడో రోజు సోమవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు చంద్రప్రభ వాహనంపై మురళీకృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. వాహన సేవ సమయంలో వర్షం పడటంతో ఘటాటోపంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.

### చంద్రప్రభ వాహనం - సకలతాపహారం

చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. భక్తుల కళ్లు వికసిస్తాయి. భక్తుల హృదయాల నుండి అనందరసం స్రవిస్తుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆది దైవికమనే మూడు తాపాలను ఇది నివారిస్తుంది. వాహన సేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళికృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# కుప్పంలో రూ.45 కోట్లతో రిజర్వాయర్

## ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష

కుప్పం, మహి న్యూస్, సెప్టెంబరు 21: నారావారిపల్లె తనకు జన్మనిస్తే... కుప్పం రాజకీయ జీవితాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పాన్ని మోడల్ నియోజకవర్గంగా, స్వర్ణ కుప్పంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. గడచిన రెండేళ్లలో రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కుప్పం నుంచే ఏ పని చేయాలన్నా నాంది పలుకుతామని చెప్పారు. కుప్పంలో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.327 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం భూమిపూజ, శంకుస్థాపనలు చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పానికి నీటిని తీసుకువచ్చి 133 చెరువులను నింపగలిగామని ముఖ్యమంత్రి తెలిపారు. కుప్పం నియోజకవర్గంలోని 550కుపైగా చిన్న నీటిపారుదల చెరువులను లిఫ్ట్ ఇరిగేషన్, పైప్‌లైన్లతో అనుసంధానం చేయనున్నట్లు చెప్పారు. యామిగానిపల్లి, మనపల్లి ప్రాంతాల్లో రిజర్వాయర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు. బీరువానిపల్లి వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా రూ.45 కోట్లతో రిజర్వాయర్ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా, సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. పశుదాణాకు ఇబ్బంది లేకుండా కూడా కార్యాచరణ చేపట్టామని తెలిపారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని సీఎం తెలిపారు. కృష్ణా, గోదావరి నదులకు ఆశించిన స్థాయిలో నీరు రాకపోవడంతో నీటి లభ్యతపై ఒత్తిడి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు అధికంగా రసాయన ఎరువులు వినియోగించకుండా ప్రకృతి సేద్యం, ప్రత్యామ్నాయ పంటలు, సూక్ష్మ సాగునీటి విధానాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష అనే విధానంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. సేంద్రీయ ఎరువుల వినియోగం, బయోచార్ వంటి విధానాలతో భూమిలో సారం, తేమ పెంచడంతో పాటు జీవవైవిధ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారని, ఈ సంఖ్యను మరింత పెంచాలని చెప్పారు. పీఎండీఎస్ విధానం ద్వారా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, భూములను ఖాళీగా ఉంచకుండా సాగులోకి తీసుకురావాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే చిరుధాన్యాలతో పాటు పశుపోషణ, పౌల్ట్రీ, ఉద్యాన పంటలపై దృష్టి పెడితే రైతులు, మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు.

### ప్రతి ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్

కుప్పాన్ని నెట్‌జీరో నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆస్పత్రులు, కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు సహా అన్ని భవనాలు నెట్‌జీరో దిశగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి.. ప్రతి ఇల్లూ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారేలా చర్యలు చేపడతామని చెప్పారు. వ్యవసాయ ఫీడర్ల కోసం 15 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన పీఎం-కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. కుప్పంలో 8,904 బంగారు కుటుంబాలను గుర్తించి పీ4 కార్యక్రమం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని సీఎం తెలిపారు. కుప్పాన్ని పేదరికం లేని నియోజకవర్గంగా మార్చడమే లక్ష్యమన్నారు. టీవీఎస్, అదానీ, మెగా తదితర సంస్థలు 8,900కుపైగా కుటుంబాలను దత్తత తీసుకుని వాటి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నాయని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త, ఒక స్టార్టప్ వ్యవస్థాపకుడు తయారవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కుప్పంలో ఇప్పటికే 32 పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, వాటి ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకే ఉద్యోగాలు లభించేలా నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్‌తో పాటు మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ ద్వారా కూడా నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలిపారు.

### కుప్పం అభివృద్ధికి భారీ ప్రణాళిక

రెండు నెలల క్రితం కుప్పంలో రూ.7,939 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశామని సీఎం గుర్తుచేశారు. తాజాగా కుప్పం మున్సిపాలిటీ పరిధిలో రూ.38 కోట్ల విలువైన ప్రభుత్వ పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. మరో రూ.289 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కూడా భూమిపూజ నిర్వహించినట్లు చెప్పారు. కుప్పంలో ఎక్కడా చెత్త కనిపించకుండా పారిశుధ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యమని సీఎం తెలిపారు. 82 ప్రాసెసింగ్ కేంద్రాల ద్వారా చెత్త నుంచి కంపోస్టు తయారు చేస్తున్నామని చెప్పారు. రూ.3.30 కోట్లతో నిర్మించిన సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్, మెటీరియల్ రికవరీ సెంటర్‌ను ప్రారంభించారు. రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. పది ఎకరాల విస్తీర్ణంలో రూ.2.70 కోట్లతో చేపట్టనున్న మల్లనూరు జూనియర్ కళాశాల పనులకు భూమిపూజ చేశారు. కుప్పం మార్కెట్ యార్డులో రూ.2.50 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో హైమాస్ట్ వీధి దీపాలు, పబ్లిక్ టాయిలెట్లు, అండర్‌గ్రౌండ్ యుటిలిటీ వ్యవస్థ, బీటీ, సీసీ రోడ్లు తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. స్థానిక ఉత్పత్తుల విక్రయానికి ఆధునిక రైతు బజార్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. హెరిటేజ్ గ్రానైట్ స్టోన్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.

### కుప్పం కనెక్టివిటీకి పెద్దపీట

కుప్పం రైల్వే స్టేషన్‌లో దాదర్-పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్ రైలు నిలిచేలా కేంద్ర ప్రభుత్వం మాట్లాడి ఆ సౌకర్యాన్ని కల్పించామని సీఎం తెలిపారు. బెంగళూరు, చెన్నై, కేజీఎఫ్, కృష్ణగిరి ప్రాంతాలను అనుసంధానించేలా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోందన్నారు. కుప్పం-పొగురుపల్లి నుంచి బెంగళూరుకు ప్రత్యామ్నాయ రహదారి నిర్మిస్తున్నామని చెప్పారు. చిత్తూరు నుంచి కుప్పానికి బ్రాడ్‌గేజ్ రైలు మార్గం కల్పించాలని రైల్వే శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. కుప్పంలో ఉత్పత్తయ్యే వస్తువులు కృష్ణపట్నం పోర్టుకు చేరేలా కనెక్టివిటీని మరింత పెంచుతున్నామని చెప్పారు. భవిష్యత్తులో కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటు చేసే దిశగా కూడా చర్యలు చేపడతామని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా పౌరుల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కుప్పంలో ఇప్పటికే వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి డిజిటల్ హెల్త్ రికార్డులు నమోదు చేసి చికిత్సలు అందిస్తున్నామని చెప్పారు. 13 పీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రుల ద్వారా 1.29 లక్షల మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ఆరోగ్యాన్ని పరిరక్షించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం తెలిపారు. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమం ద్వారా ఇల్లు, ఇంటి స్థలం అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కంగుందిలో దశాబ్దాలుగా పరిష్కారం కాని భూ సమస్యను పరిష్కరించి 320 మందికి పట్టాలు అందించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో మీ భూమి--మీ హక్కు కార్యక్రమం ద్వారా రాజముద్రతో కూడిన పట్టాలు జారీ చేస్తున్నామని చెప్పారు.

### ప్రజలతో ముఖాముఖి... అభివృద్ధిపై అభిప్రాయాలు

కుప్పం పర్యటనలో ముఖ్యమంత్రి రైతులు, గృహిణులు, ఉద్యోగులు, యువత, వివిధ పథకాల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. హంద్రీనీవా కాలువ ద్వారా అందుతున్న నీటితో కలుగుతున్న ప్రయోజనాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పీ4 కార్యక్రమం ద్వారా లభించిన ప్రయోజనాలపై లక్ష్మి అనే మహిళతో మాట్లాడారు. ఇటుకల బట్టీ ఏర్పాటు చేసుకునేందుకు సహకరించి తనను మహిళా పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దినందుకు సీఎంకు, టీవీఎస్ సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కుప్పంలోని ఓ పరిశ్రమలో ఉద్యోగం పొందిన సురేఖ అనే యువతిని ముఖ్యమంత్రి అభినందించారు. కుప్పం మెడికల్ కాలేజీ తన తండ్రి ప్రాణాలను కాపాడిందని యువ పారిశ్రామికవేత్త సుబ్రహ్మణ్యం తెలిపారు. కుప్పం అభివృద్ధిలో ప్రతి రోడ్డు, ప్రతి నీటి చుక్కలోనూ ముఖ్యమంత్రి కనిపిస్తున్నారని ఓ యువకుడు పేర్కొన్నారు. కుప్పంలో ఉత్పత్తయ్యే ఆర్గానిక్ ఉత్పత్తులను రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ విక్రయిస్తున్నట్లు మరో యువకుడు వివరించారు. హంద్రీనీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్‌లో నీటి ప్రవాహాన్ని లైవ్ వీడియో ద్వారా సభకు చూపించారు. కుప్పం అభివృద్ధిపై కడా నిర్వహించిన వీడియో కాంటెస్టులో విజేతలైన సుబ్రహ్మణ్యం, విక్కీలను సీఎం సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు,ఉన్నతాధికారులు,కుప్పంస్థానిక అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం - 2026




తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబర్ 21 : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (నేషనల్ డివార్మింగ్ డే--ఎన్డీడీ) 22వ విడత కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కన్వర్జెన్స్ ఌ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, బ్యానర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఌ జిల్లా మేజిస్ట్రేట్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, డిఆర్ఓ నరసింహులు, డిఎంహెచ్ఓ డా. బాలకృష్ణ నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్--ఆర్బీఎస్కే డా. రెడ్డి ప్రసాద్, డిఇఐసి మేనేజర్ డా. గుణశేఖర్, మెడికల్ ఆఫీసర్ డా. అభిజ్ఞ, పిడి--ఐసిడిఎస్ వసంత, డిఈఓ కుమార్ తదితర జిల్లా స్థాయి అధికారులు, వివిధ లైన్ డిపార్ట్‌మెంట్‌ల హెచ్ఓడీలు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 25న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

2026 సెప్టెంబర్ 25వ తేదీన తిరుపతి జిల్లావ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో 1--19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ఇతర సంబంధిత విద్యాసంస్థల్లో ఉచితంగా ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలు అందించనున్నారు.

నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఆల్బెండజోల్ మాత్రలను అందించడం ద్వారా పిల్లల్లో నులిపురుగుల సంక్రమణను నియంత్రించేందుకు చర్యలు తీసుకోనున్నారు. మాత్రలు తీసుకున్న అనంతరం కొంతమంది పిల్లల్లో స్వల్పంగా కడుపు నొప్పి, వికారం లేదా తలనొప్పి వంటి తాత్కాలిక అసౌకర్యాలు కలగవచ్చు. వీటిపై సిబ్బంది తల్లిదండ్రులకు అవసరమైన అవగాహన కల్పించాలి.

### ఆల్బెండజోల్ మాత్రల మోతాదు

వయస్సు ఆధారంగా ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలను ఆరోగ్య శాఖ మార్గదర్శకాల ప్రకారం ఈ విధంగా అందించాలి:

1--2 సంవత్సరాల పిల్లలకు: ½ మాత్రను రెండు చెంచాల మధ్య నూరి, నీటితో కలిపి ఇవ్వాలి.

2--3 సంవత్సరాల పిల్లలకు: 1 పూర్తి మాత్రను రెండు చెంచాల మధ్య నూరి, నీటితో కలిపి ఇవ్వాలి.

3--19 సంవత్సరాల పిల్లలకు: 1 పూర్తి మాత్రను ఇచ్చి, బాగా నమిలిన తరువాత మింగేలా సూచించాలి.

మాత్రల పంపిణీ మరియు వినియోగం శిక్షణ పొందిన సిబ్బంది పర్యవేక్షణలో, ఆరోగ్య శాఖ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలి.

### 5,04,058 మంది పిల్లలను కవర్ చేయడమే లక్ష్యం

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం రెండు విడతల్లో నిర్వహిస్తారు. ఈ విడతలో తిరుపతి జిల్లాలో 5,04,058 మంది పిల్లలను కవర్ చేయడం, 100 శాతం కవరేజ్ సాధించడం ప్రధాన లక్ష్యంగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోంది.

ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని అర్హులైన పిల్లలందరికీ కార్యక్రమం చేరేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయనున్నాయి.

### అక్టోబర్ 5న మాప్-అప్ డే

సెప్టెంబర్ 25న ఎన్డీడీ రోజున గైర్హాజరైన పిల్లలు, అనారోగ్యంతో ఉన్న పిల్లలు లేదా ఇతర కారణాల వల్ల ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోలేకపోయిన అర్హులైన పిల్లలకు 2026 అక్టోబర్ 5న మాప్-అప్ డే నిర్వహించి మాత్రలు అందించనున్నారు.

దీని ద్వారా అర్హత కలిగిన ఏ ఒక్క పిల్లవాడు కూడా కార్యక్రమం నుంచి మిగిలిపోకుండా చర్యలు తీసుకోనున్నారు.

### అనీమియా, పోషక లోపాల నివారణకు ప్రాధాన్యత

నులిపురుగుల సంక్రమణ వల్ల పిల్లల్లో పోషకాల శోషణకు ఆటంకం ఏర్పడి రక్తహీనత, పోషకాహార లోపాలు మరియు సూక్ష్మ పోషకాల లోపాలు ఏర్పడే అవకాశం ఉంది. నులిపురుగుల నిర్మూలన ద్వారా పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదల, పోషక స్థితి మరియు సమగ్ర అభివృద్ధికి తోడ్పడవచ్చని అధికారులు తెలిపారు.

### పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన

నులిపురుగుల సంక్రమణను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలతో పాటు చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రతపై పిల్లలు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలి.

### పిల్లలు ముఖ్యంగా:

భోజనం ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తరువాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.

గోళ్లను చిన్నగా, శుభ్రంగా ఉంచుకోవాలి.

శుభ్రమైన తాగునీటిని వినియోగించాలి.

పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి తీసుకోవాలి.

మరుగుదొడ్లను వినియోగిస్తూ, ఇల్లు, పాఠశాల మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.

### పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించాలి - జిల్లా కలెక్టర్

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఌ జిల్లా మేజిస్ట్రేట్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ఇతర సంబంధిత సంస్థల్లో పండుగ వాతావరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రుల సహకారం అత్యంత కీలకమని, పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల ప్రాధాన్యతపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని లైన్ డిపార్ట్‌మెంట్‌లు పరస్పర సమన్వయంతో పనిచేసి, లక్ష్యంగా ఉన్న 1--19 సంవత్సరాల పిల్లలందరికీ కార్యక్రమం చేరేలా 100 శాతం కవరేజ్ సాధించాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య శాఖతో పాటు విద్యాశాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్, స్థానిక సంస్థలు మరియు ఇతర లైన్ డిపార్ట్‌మెంట్‌లు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎన్డీడీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. "నులిపురుగుల నిర్మూలన -- ఆరోగ్యవంతమైన బాల్యం -- బలమైన భవిష్యత్తు" అనే లక్ష్యంతో తిరుపతి జిల్లాలో 22వ విడత జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతోంది.

# ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు అధికారులకు ఆదేశాలు

తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబర్ 21: ఖరీఫ్ 2026-27 సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం సేకరణను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, రవాణా తదితర శాఖల అధికారులు, ధాన్యం సేకరణ కేంద్రాల (పీపీసీలు) నిర్వాహకులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో సేకరించేలా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పీపీసీల వద్ద అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

### సేకరణకు సంబంధించి జాయింట్ కలెక్టర్ ఇచ్చిన ముఖ్య ఆదేశాలు:

రైతుల ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పూర్తి చేసి, ధాన్యం సేకరణకు అర్హులైన రైతుల వివరాలను సిద్ధంగా ఉంచాలి.

ప్రతి పీపీసీ వద్ద అవసరమైన గన్నీ బ్యాగులను ముందుగానే సమకూర్చి అందుబాటులో ఉంచాలి.



సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన వాహనాలను ముందస్తుగా ఏర్పాటు చేయాలి.

ధాన్యం సేకరణకు అవసరమైన హమాలీలు, కూలీలను ముందుగానే సమీకరించాలి.

ప్రతి పీపీసీ వద్ద తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, సిబ్బంది, ఇతర అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచాలి.

పీపీసీల వారీగా ధాన్యం సేకరణ లక్ష్యాలను నిర్దేశించి, లక్ష్య సాధనపై రోజువారీ పర్యవేక్షణ చేపట్టాలి.

రైస్ మిల్లుల వారీగా సీఎమ్ఆర్ లక్ష్యాలను నిర్దేశించి, నిర్దేశిత గడువులో సీఎమ్ఆర్ డెలివరీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి.

రైస్ మిల్లర్ల నుంచి అవసరమైన బ్యాంక్ గ్యారెంటీలు (బి.జి.లు) సేకరించాలి.

పీపీసీలు, రైస్ మిల్లర్లు తమ వద్ద ఉన్న సిబ్బంది, పరికరాలు, నిల్వ సామర్థ్యం తదితర వివరాలతో సెల్ఫ్ డిక్లరేషన్ సమర్పించాలి.

ధాన్యం సేకరణ, రవాణా, సీఎమ్ఆర్ ప్రక్రియలో సంబంధిత శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలి.

ధాన్యం సేకరణలో ఎటువంటి జాప్యం, అవాంతరాలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు సకాలంలో సేవలు అందేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ దేవుళ్ళు నాయక్ (డీసీఎస్ఎమ్), జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ఎస్ రాజు (డీఎస్ఓ), జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారి కే. మురళీమోహన్, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, పీపీసీల నిర్వాహకులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి గురజాడ అప్పారావు సాహిత్య సేవలు చిరస్మరణీయం....

జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు.





కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 21: మహాకవి గురజాడ వెంకట అప్పారావు జయంతిని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్‌లోని సభా భవన్‌లో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ మల్లికార్జునుడు, జ్యోతి ప్రజ్వలన చేసి, మహాకవి గురజాడ వెంకట అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి గురజాడ అప్పారావు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలోని మూఢనమ్మకాలు, సామాజిక అసమానతలను తన రచనల ద్వారా ప్రశ్నించి, ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు గురజాడ కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన రచనలు నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తూ, తెలుగు భాషా సాహిత్య రంగంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. గురజాడ రచించిన కన్యాశుల్కం తెలుగు నాటక సాహిత్యంలో విశిష్టమైన స్థానాన్ని సంపాదించిందని, ఆయన సాహిత్యంలో సామాజిక సంస్కరణ, మానవతా విలువలు, సమాజ అభ్యున్నతి వంటి అంశాలు ప్రతిబింబిస్తాయని అన్నారు. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని చాటి చెప్పిన గురజాడ అప్పారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ సుబ్రహ్మణ్యం, డిఆర్డిఏ పిడి శ్రీమతి రాజ్యలక్ష్మి, జిల్లా ఉపాధికల్పన శాఖాధికారి సురేష్ కుమార్, జిల్లా సహకార సహకార శాఖాధికారి వెంకట సుబ్బయ్య, స్టెప్ సిఈఓ బివి ప్రసాద్, జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి ప్రతాప్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను నిర్దేశిత సమయంలో, నాణ్యతతో పరిష్కరించాలి..

– జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మహి న్యూస్ సెప్టెంబర్, 21 : ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారం నాణ్యత, పారదర్శకతతో పాటు ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంపొందించేలా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించి, వీటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో పెండెన్సీ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తర్వాతే జాప్యానికి తావులేకుండా తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అలా పరిష్కరించి నప్పుడే ప్రజల్లో అర్జీల పరిష్కారం పట్ల నమ్మకం కలుగుతుందన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను నిర్దేశిత సమయంలో, నాణ్యతతో పరిష్కరించడంతో పాటు అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తూ.. ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీ తిరిగి ఓపెన్ కాకుండా సంబంధిత అధికారి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. సంబంధిత అధికారి, ఫిర్యాదు దారులకు సరైన విధంగా స్పష్టంగా సమాధానం ఇవ్వాలన్నారు. ప్రజల్లో పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్లు రంగస్వామి, జాన్ ఇర్విన్, సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, జిల్లా సహకార శాఖాధికారి వెంకట సుబ్బయ్య, జిల్లా ఉపాది కల్పనాధికారి సురేష్ కుమార్, జిల్లా స్థాయి అధికారులు తదతరులు పాల్గొన్నారు.



## జమ్మలమడుగులో ప్రజా దర్బార్

ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి



కడప జిల్లా/జమ్మలమడుగు, సెప్టెంబర్ 21(మహి న్యూస్) జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని భూపేష్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

## సామాజిక మార్పుకు గురజాడ సాహిత్యం స్ఫూర్తిదాయకం

### గురజాడ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

మదనపల్లి, మహి న్యూస్, సెప్టెంబరు 21: ఆధునిక తెలుగు సాహిత్యానికి కొత్త దిశానిర్దేశం చేసిన మహాకవి, సంఘ సంస్కర్త గురజాడ వెంకట అప్పారావు ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లా పర్యాటక శాఖ,యువజన సర్వీసుల శాఖ స్టెప్ ,సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశు, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి లతో కలసి గురజాడ వెంకట అప్పారావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 1862 సెప్టెంబరు 21న జన్మించిన గురజాడ అప్పారావు ఆధునిక తెలుగు సాహిత్య యుగకర్తగా, ప్రముఖ సంఘ సంస్కర్తగా, మహాకవిగా గుర్తింపు పొందారని తెలిపారు. గురజాడ రచించిన 'కన్యాశుల్కం' నాటకం తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. బాల్యవివాహాలు, కన్యాశుల్కం వంటి సామాజిక దురాచారాలను ఆయన తన రచనల ద్వారా ప్రశ్నించారని తెలిపారు. ప్రజలకు అర్థమయ్యే వ్యావహారిక భాషలో రచనలు చేసి తెలుగు భాష అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. 'దేశమును ప్రేమించుమన్నా...' వంటి దేశభక్తి గేయాల ద్వారా ప్రజల్లో దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించారని తెలిపారు. 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అనే సందేశం మానవతా విలువలను చాటుతుందని అన్నారు. 'ముత్యాల సరాలు' ద్వారా తెలుగు కవిత్వంలో కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టారని, సమాజ శ్రేయస్సు, స్త్రీ విద్య, మానవతా విలువల కోసం గురజాడ చేసిన కృషి చిరస్మరణీయమని కలెక్టర్ పేర్కొన్నారు. 'సొంత లాభం కొంత మానుకు, పొరుగువానికి తోడుపడవోయ్' అనే సందేశం సమాజం పట్ల ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేస్తుందని తెలిపారు. గురజాడ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, యువజన సర్వీసుల శాఖ పర్యవేక్షణ అధికారి వి.వి. నారాయణ,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లి, మహి న్యూస్, సెప్టెంబర్ 21 : పి జి ఆర్ ఎస్ అర్జీలు సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు.. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ ఏ. వెంకటేష్, కెఆర్ఆర్సి ఎస్డిసి చంద్రశేఖర్ రెడ్డి, హెచ్ ఎన్ ఎస్ ఎస్డిసి మాధవ కృష్ణారెడ్డి,ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలని, గ్రీవెన్స్ పై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గత కలెక్టర్ల సమావేశంలో నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే ఐవిఆర్ఎస్ కాల్స్ నందు పాజిటివ్ పర్ఫార్మెన్స్ (సానుకూల పనితీరు) ప్రజల నుండి సేకరించే అభిప్రాయాలలో పురోగతి సాధించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన పనితీరుపై దృష్టి పెట్టి రాష్ట్రంలో జిల్లాను మెరుగైన స్థానంలో ఉండేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కుర్చీలలో కూర్చొని వారి సమస్యలను తెలపగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ తదితర అధికారులు వారి సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

### ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..

1.మదనపల్లె శేషప్పతోట బీఎస్ఆర్ వీధి నివాసితులు బసిని కొండపై నుంచి వచ్చే వర్షపు నీరు, మురుగునీరు ఇళ్ల ముందు నిలిచి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని,సమస్యకు శాశ్వత పరిష్కారం గా డ్రైనేజీ , సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. 2.లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన అక్తర్ ఉన్నిసా తన తల్లి పక్షవాతంతో మంచానికే పరిమితమైందని, తల్లిని తానే సంరక్షించుకుంటున్నానని తెలిపారు. తనకు 40 సంవత్సరాల వయస్సు ఉన్నప్పటికీ అవివాహితురాలినని, కుటుంబ పోషణకు ఎలాంటి జీవనాధారం లేదని పేర్కొన్నారు. తన పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని ఒంటరి మహిళా పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు. 3.రామసముద్రం మండలం కంపల్లి గ్రామానికి చెందిన కె. శివరాజ్ కుమార్ తన పెద్ద కుమారుడు కె. మహేంద్రచారికి పుట్టుకతోనే రెండు చెవులు వినిపించకపోవడంతో, వినికిడి యంత్రాన్ని మరియు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 467 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ 10 పిటిషన్లకు సత్వర పరిష్కారం చేయాలి

మదనపల్లి, మహి న్యూస్, సెప్టెంబర్ 21: ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా గుర్తించిన పిటిషన్లపై జిల్లా స్థాయిలో విచారణ చేపట్టి సత్వర పరిష్కారం మార్గాలు చూపుతున్నట్లు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. సోమవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా జిల్లాకు పంపిన పిటిషన్లపై జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సంబంధిత అధికారులు, అర్జీదారులతో స్వయంగా విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 10 పిటిషన్లను విచారించి పరిష్కార మార్గాన్ని చూపారు. సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా పరిశీలన అనంతరం జిల్లాకు సంబంధించిన పిటిషన్లలో అధికారులు, సంబంధిత శాఖల స్థాయిలో ఏవైనా లోపాలు లేదా పొరపాట్లు చోటుచేసుకున్నాయా అనే అంశాలను పరిశీలించారు. ప్రతి పిటిషన్‌కు సంబంధించిన అధికారులను, అర్జీదారులను వ్యక్తిగతంగా పిలిపించి సమస్యను పూర్తిస్థాయిలో తెలుసుకున్నారు. అధికారుల స్థాయిలో ఏవైనా లోపాలు లేదా పొరపాట్లు గుర్తించిన సందర్భంలో వాటిని తక్షణమే సరిదిద్ది, అర్జీదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా నిబంధనల ప్రకారం అధికారులు తీసుకున్న నిర్ణయం సరైనదిగా ఉన్న సందర్భంలో, సంబంధిత చట్టాలు, నిబంధనలను అర్జీదారులకు స్పష్టంగా వివరించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతతో పరిశీలించి, నిబంధనల పరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. అర్జీదారులకు ప్రభుత్వ నిర్ణయాలు, నిబంధనలపై స్పష్టమైన సమాచారం అందించడం ద్వారా పారదర్శకతను పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కేఆర్ఆర్సి ఎస్డిసి మరియు జిల్లా పీజీఆర్ఎస్ నోడల్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పిజిఆర్ఎస్ విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన, పాముకాటుపై అవగాహన పెంచాలి



మదనపల్లె, మహి న్యూస్, సెప్టెంబర్ 21: జిల్లాలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం, పాముకాటు నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్. హాల్‌లో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం, ప్రపంచ పాముకాటు అవగాహన వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డి.ఆర్.ఓ. వెంకటేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై. శ్రీనివాసులు, జిల్లా అధికారులు, తదితర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లల్లో రక్తహీనతను నివారించడంతో పాటు పాఠశాల హాజరు శాతాన్ని పెంచేందుకు, వారి శారీరక, మానసిక ఎదుగుదలకు నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల లోపు వయస్సు గల 2,96,323 మంది పిల్లలకు అల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలను నిర్దేశిత మోతాదులో పంపిణీ చేయాలని తెలిపారు. సెప్టెంబర్ 25న మాత్రలు తీసుకోని పిల్లలకు అక్టోబర్ 5న మాప్‌అప్ రౌండ్‌లో మాత్రలను అందజేయనున్నట్లు చెప్పారు. పాముకాటు నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. పాముకాటు బాధితుల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండో స్థానంలో ఉన్నందున, సెప్టెంబర్ 19 నుంచి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న పాముకాటు అవగాహన వారోత్సవాల్లో భాగంగా రైతులు, ప్రజలు, విద్యార్థులకు పాముకాటు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాముకాటు లక్షణాలు, పాము కరిచినప్పుడు పాటించాల్సిన ప్రథమ చికిత్స చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. పాము కరిచినప్పుడు బాధితులను వీలైనంత త్వరగా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని, నాటు వైద్యం, భూత వైద్యం వంటి వాటిని ఆశ్రయించడం వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పాముకాటు నివారణ, సకాలంలో వైద్య చికిత్సపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ లక్ష్మీప్రసాద్, జిల్లా ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా సర్వైలెన్స్ అధికారి డాక్టర్ శ్రీధర్, ఎన్.డి.డి. ప్రోగ్రామ్ జిల్లా కోఆర్డినేటర్ ఇంతియాజ్ అహ్మద్, ఐ.సి.డి.ఎస్. పి.డి., డిప్యూటీ డి.హెచ్.ఈ.ఓ. మహమ్మద్ రఫీ, డి.ఈ.ఓ. నరసింహులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

### అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి.



మదనపల్లె, మహి న్యూస్, సెప్టెంబర్ 21: అందరి సహకారంతో అన్నమయ్య జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. సోమవారం మదనపల్లె కలెక్టరేట్‌లో ని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించనున్న 'మొబిలైజేషన్ ఆఫ్ ఎయిడ్స్ సురక్ష' కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హెచ్ఐవీ వ్యాప్తికి అధిక అవకాశాలు ఉన్న హైరిస్క్ వ్యక్తులను గుర్తించి హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. హెచ్ఐవీ నిర్ధారణ అయిన వారికి క్రమం తప్పకుండా ఏఆర్టీ మందులు వినియోగించేలా అవసరమైన అవగాహన కల్పించాలని తెలిపారు. ఐసీటీసీ కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షా కిట్లు, ఏఆర్టీ మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. హెచ్ఐవీ నియంత్రణలో మొదటి,రెండో మరియు మూడో లక్ష్యాలను సాధించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డీసీహెచ్ఎస్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, డీఎల్‌టీఓ డాక్టర్ రాధిక, సీపీఓ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు దౌర్జన్యాలు చేయడం హేయమైన చర్య

– గాజుల ఖాదర్ భాషా




రాయచోటి, మహిన్యూస్, సెప్టెంబర్ 21 : డీఎస్సీ స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైసీపీ నాయకులు దౌర్జన్యాలు చేయడం, ఇనుప రాడ్లు తీసుకొని రౌడీయిజం చేయడం నీచమైన, హేయమైన చర్య అని టీడీపీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. సోమవారం మంత్రి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ నియామక ప్రక్రియను మంత్రి నారా లోకేష్ పూర్తి పారదర్శకతతో పూర్తి చేశారని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపలన్నిటికీ కూడా ఇప్పటికే ఆధారాలతో సహా సమాధానం ఇచ్చామని, కోర్టులు కూడా ఈ ప్రక్రియను పారదర్శకతను ధ్రువీకరించాయని తెలిపారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ అని, నీతి నిజాయితీకి మారుపేరు తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కటే అని చెప్పారు. శాప్ కార్యాలయం వద్దకు జోగి రమేష్, దేవినేని అవినాష్ వారి అనుచరులు రాడ్లతో, రాళ్లతో స్వైర విహారం చేయడం చాలా క్రూరమైన చర్య అని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు సహకరించి ప్రజలలో అభాసుపాలు కావడం మంచిది కాదని హితవు పలికారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యాధర్, దేవేంద్ర, జయరామిరెడ్డి, శశి, జాబీర్, ఖాదర్,సంతోష్, హరి, రోఫా రఫీ, హైదర్ రాజారెడ్డి, అమీర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సంస్కరణకు గురజాడ రచనలు చిరస్థాయి స్ఫూర్తి



నంద్యాల, మహి న్యూస్, సెప్టెంబర్ 21:- మహాకవి గురజాడ వెంకట అప్పారావు సాహిత్యం నేటికీ సమాజంలో చైతన్యం, సంస్కరణలకు స్ఫూర్తినిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురజాడ అప్పారావు 164వ జయంతి సందర్భంగా సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గురజాడ రచనలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గురజాడ రచించిన 'కన్యాశుల్కం', 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' వంటి రచనలు బాల్య వివాహాలు, సామాజిక రుగ్మతలు, మహిళల సమస్యలపై ప్రజల్లో చైతన్యం కలిగించాయని కలెక్టర్ తెలిపారు. విజయనగరం జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, అక్కడ గురజాడ 150వ జయంతి వేడుకలను మూడు రోజుల పాటు నిర్వహించే అవకాశం తనకు లభించిందన్నారు. గురజాడపై సేకరించిన సమాచారంతో కవులు, రచయితల వ్యాసాలతో పుస్తకాలను రూపొందించి గ్రంథాలయాలకు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. 'దేశమును ప్రేమించుమన్నా' గేయంలోని సందేశం నేటికీ ఎంతో ప్రాసంగికమని, ముఖ్యంగా ముందుకు సాగాలనే గురజాడ ఆశయం పరిపాలనలోనూ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ అన్నారు. గతంలో పనులు జరగలేదని నిరుత్సాహపడకుండా, అనుభవాలను పాఠాలుగా తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజాసేవే ప్రధాన ధ్యేయంగా నిస్వార్థంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రామునాయక్, జిల్లాధికారులు, సిబ్బంది పాల్గొని గురజాడ అప్పారావుకు ఘనంగా నివాళులర్పించారు.

## పథకాల అమలు, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి




నంద్యాల, మహి న్యూస్, సెప్టెంబర్ 21:- జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, గృహనిర్మాణం, తాగునీటి సరఫరా, మౌలిక వసతులు, పారిశ్రామిక అభివృద్ధి, పర్యాటక రంగం తదితర కార్యక్రమాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద మొదటి త్రైమాసిక వ్యయాన్ని 100 శాతం బుక్ చేసి, తదుపరి నిధుల వినియోగానికి ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచిస్తూ డిసెంబర్ నాటికి గణనీయమైన పురోగతి సాధించాలని ఆదేశించారు. పీఎం సేతు కార్యక్రమంలో భాగంగా పరిశ్రమల ద్వారా ఐటీఐల దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలని, జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి మంజూరైన ఎమ్ఎస్ఎమ్ఈ పార్కుల్లో రోడ్లు, నీరు, పైప్‌లైన్లు తదితర మౌలిక వసతుల పనులను జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిసెంబర్ 31 నాటికి జిల్లాలో నిలిచిపోయిన, అసంపూర్తిగా ఉన్న సుమారు 15 వేల గృహాలను పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. టిడ్కో ఇళ్ల పనులను వేగవంతం చేసి, మున్సిపల్ కమిషనర్ల సమన్వయంతో అర్హులైన లబ్ధిదారులకు అప్పగించే ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక అభివృద్ధికి హెల్త్ రిసార్ట్స్, రెవెన్యూ సైట్లు, రోడ్‌సైడ్ సౌకర్యాలకు సంబంధించిన భూ ప్రతిపాదనలను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో నంది ఫెస్టివల్, బెలూం ఫెస్టివల్ వంటి స్థానిక ఉత్సవాలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలంలో శాశ్వత హెలిప్యాడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కేంద్రానికి హెలిపోర్ట్ లేని నేపథ్యంలో హెలిపోర్ట్ కోసం 10-15 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. జలధార ఫేజ్-2 పనులతో పాటు మొక్కల పెంపకం, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, కంపోస్ట్ పిట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు, అమృత్ మరియు వాటర్‌షెడ్ ప్రాజెక్టుల అధికారుల సమన్వయంతో నీటి వనరులను సుందరీకరించాలని సూచించారు. అటవీ శాఖ నర్సరీల అభివృద్ధి, ఆటిజం సెంటర్ల నిర్మాణం, తాగునీరు, మరుగుదొడ్లు, వన్‌స్టాప్ సెంటర్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P
PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com